నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

సోమవారం 9 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 9, 2023
NAGARKURNOOL
పేజీలు : 12
PAGES



# బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలి

- ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు
- వనపర్తిలో లక్ష ఎకరాలకు సాగునీరు
- ఐకాన్‌గా నిలవనున్న ఐటీ టవర్
- మోసపూరిత నాయకులకు బుద్ధి చెప్పాలి
- గ్రామాల్లోకి వచ్చే ప్రతిపక్ష నాయకులను నిలదీయాలి
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- హైదరాబాద్‌లో వనపర్తి వాసులతో ఆత్మీయ సమ్మేళనం

వివరాలు 8లో..



# పాలమూరు సిగలో కలికితురాయి

- ఎడ్యుకేషన్ హబ్‌గా మారనున్న మహబూబ్‌నగర్
- జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు జీవో జారీ
- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 30 ఎకరాల్లో క్యాంపస్ నిర్మాణం
- ఇక్కడ చదివిన వారికి పాలమూరు ఐటీ హబ్‌లో ప్లేస్‌మెంట్లు
- సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

సెంటర్ స్ప్రెడ్‌లో..

పాలమూరు సిగలో మరో కలికితురాయి వచ్చి చేరింది. ఇప్పటికే మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ, డిగ్రీ, జూనియర్ కళాశాలలు, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయగా.. ప్రతిష్టాత్మకమైన జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. గత నెల 16వ తేదీన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రారంభం సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేరనున్నది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సుమారు 30 ఎకరాల్లో క్యాంపస్ ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ చదివే విద్యార్థులకు మహబూబ్‌నగర్ ఐటీ హబ్‌లోనే ఉద్యోగావకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోనున్నారు. జేఎన్‌టీయూకు అనుబంధంగా కళాశాల రావడంతో విద్యార్థుల ఆనందం అంతా ఇంతా కాదు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతగా రెండ్రోజుల కిందట మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పట్టణంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాల మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



బీసీబంధు చెక్కుల పంపిణీలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# కులవృత్తులకు గౌరవం

- సీఎం కేసీఆర్ హయాంలో దక్కిన ఆత్మగౌరవం
- అన్ని కులసంఘాలకు కమ్యూనిటీహాళ్లు
- ప్రతి కార్యకర్త బీఆర్‌ఎస్ గెలుపునకు పనిచేయాలి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- 200 మంది లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కుల పంపిణీ

వివరాలు 8లో..

# శాకాహారం.. ఆరోగ్యకరం

- యాంత్రిక జీవన విధానంలో శరీరంపై అశ్రద్ధ
- మాంసకృతులతోనే ఆరోగ్యమంటూ అపోహలు
- ఫాస్ట్‌ఫుడ్, వేపుళ్లతో దవాఖాన పాలవుతున్న వైనం
- మేధోశక్తి పెంపునకు కూరగాయలే మేలంటున్న వైద్యులు
- వెజిటేబుల్స్ రుచిపై ఆసక్తి చూపుతున్న ప్రజలు
- డిమాండ్‌కు అనుగుణంగా సేంద్రియ పద్ధతిలో సాగు

4

మారుతున్న కాలానుగుణంగా ఉరుకులు, పరుగుల యాంత్రిక జీవన విధానంలో ప్రతిఒక్కరూ శరీరంపై అశ్రద్ధ వహిస్తున్నారు. ఫాస్ట్‌ఫుడ్, బేకరీలు, పిజ్జా, బర్గర్, వేపుళ్ల రుచులకు అలవాటుపడి అనారోగ్యాన్ని 'కొని'తెచ్చుకుంటున్నారు. మాంసకృతులతోనే ఆరోగ్యంగా ఉంటామంటూ అపోహలకు గురవుతున్నారు. ఈ క్రమంలో అనారోగ్యాల బారినపడి దవాఖానలకు క్యూ కడుతున్నారు. వైద్యులు మాత్రం శాకాహారంతోనే ఆరోగ్యకరంగా ఉంటామంటూ తేల్చి చెబుతున్నారు. ఆకుకూరలు, కాయగూరలు తప్పనిసరిగా తినాలని సూచించడంతో మళ్లీ వాటి రుచి చూడక తప్పడం లేదు. అనారోగ్యానికి గురైన తరువాత శాకాహారం వైపు మొగ్గు చూపేకంటే మొదటి నుంచే ప్రాధాన్యత ఇవ్వాలంటున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా రైతులు సేంద్రియ పద్ధతిలో కూరగాయలను సాగుచేస్తున్నారు.

*- మక్తల్‌టౌన్, అక్టోబర్ 8*





అచ్చంపేటకు నీటిని తరలించనున్న ఏదుల రిజర్వాయర్

- ఉమ్మడి పాలనలో సాగునీటికి నోచుకోని అచ్చంపేట
- తలాపునే కృష్ణమ్మ పారుతున్నా నోళ్లు తెరుచుకున్న భూములు
- అచ్చంపేట ప్రాజెక్టుకు సీఎం కేసీఆర్ డిజైన్
- రేపు శంకుస్థాపన చేయనున్న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

IV

# దశాబ్దాల స్వప్నం.. స్వరాష్ట్రంలో సాకారం